"కాఫీ తీసుకోండి" కాఫీ కప్పు బల్ల మీదపెట్టి చెప్పింది లలిత.

రామారావేదో సీరియస్‌గా ఉత్తరం చదువుతుండటం చూసి, 'ఎక్కడ్నించి ట?' అనడిగింది.

విసురుగా తలత్రిప్పి 'నీకే' అంటూ ఆమె మీదకు విసిరేసాడు.

"నాకా ?" ఆశ్చర్యంగా చూసింది. ఆ వుత్తరం రుక్మిణిదగ్గర్నుంచి వచ్చింది.

'చింపి చదివేసారా ?" కోపం, రోషం మిళితమైన కంఠంతో అరిచింది.

వెటకారంగా నవ్వేడు రామారావు 'అవును. భార్యాభర్తల మధ్య రహస్యాలేం ఉంటాయి ? భార్య ఉత్తరం భర్త చదవ కూడదా ?"

'అయితే మాత్రం ? ఒకరి ఉత్తరాలు యింకోళ్ళుచదువడం మానర్సకాదని తెలీదా ? నన్నడగకుండా యెందుకలా చింపి చదవడం?' అవమానంతో రాబోతున్న దుఃఖాన్ని ఆపుకుంటూ అంది.

'ఇప్పుడేం పోయింది ? నీ రహస్యాలన్నీ తెలిసిపోయాయనేగా ఆ యేడుపు ? అయితే యింకా వాడ్ని మరిచిపోలేదన్నమాట. స్కూల్ యెడ్రస్‌కు రప్పించుకునేదానివి కాబోలు నాకు తెలియకూడదని. సెలవురోజులు. పాపం, యింటికి రావడం, అందులో నాచేతిలో పడటం—'అంతా నీ దురదృష్టం'.

"పోనీ లెండి ఒకరి అదృష్ట దురదృష్టాలకు యింకోళ్ళు భాద్యులుకారు. అసలెందుకు మరచిపోవాలి ? మామధ్య మీ రూహించుకునేంత నీచ సంబంధ మేమీలేదు. మాది నిష్కల్మషమైన స్నేహం. మీలాంటి వారెన్నటికీ అర్థం చేసుకోలేరు దీన్ని' విసురుగా వంటింట్లోకి వచ్చేసింది.

'అవును. అంత విశాలహృదయం నాకు లేదు మరి. ఇంత కుచ్చితుడైన మొగుడు దొరకటం నీ ఖర్మ! నువ్వు మొదట్నించి అంటున్న మాట అదేగా! ఇంకిప్పుడు చింతించి లాభంలేదు. అసలు నీకర్మకాదు వాది. అన్నీ తెలిసుండి నిన్ను చేసుకోవడం' రామారావు మాటలు ఈటెల్లా తగులుతున్నాయి.

'ఛీఛీ, పాడు సంసారం ' జోళ్ళువేసుకొని బయటకు వెళ్ళిపోయాడు కాఫీయైనా త్రాగకుండా.

లలితచేతిలో ఉత్తరం వంక చూసింది. అసలు దీనికోసం తను రోజూ యెదురు చూస్తోంది. పోస్టుమెన్ వచ్చే సమయానికి వీధిలోనే నుల్చుంటోంది యిది రామారావు చేతిలో పడకుండా ఉండాలని. ఇప్పుడింత రభస జరిగినతర్వాత చదవబుద్ధే కావట్లేదు. ఒక ఐదు నిముషాలు నిశ్శబ్దంగా ఉండిపోయింది విపరీతంగా కలవరపడిపోయిన యెద యధాస్థితికి వచ్చేవరకూ. తరువాత విప్పి చదివింది ఉత్తరాన్ని.

'రాధాకృష్ణను సెలవుల్లో యింక ఉత్తర్వు రాయవద్దన్నావుట. ఎందుకో అర్థంకావట్లేదు, ఏం పొరపాటు చేసానో తెలిస్తేనైనా బాగుండు నంటూ బాధపడుతూ ఉత్తరం రాసాడు లలితా! ఏం చెప్పేను? చెప్పి అతన్నెలా కష్టపెట్టగలం? ?అతనిది సరళ హృదయంకదా అని, అందరూ అతనిలాగే ఉంటారనుకుంటాడు. మన స్నేహంగురించి యెవరూ సరీగా అర్థం చేసుకోలేరేమో? మన హృదయాలకే తెలియాలి. పురుషులకూ, స్త్రీలకూ మధ్య యేవిధమైన స్వార్థమూలేని పవిత్ర స్నేహబంధం ఉందంటె అర్థం చేసుకోలేదు ఈ సంఘం. నీ బాధ నేనర్థం చేసుకోగలను.

అన్నట్లు అతనికి పెళ్ళి కుదిరిందిట బహుశా యీ నెలలోనే జరిగిపోవచ్చుకూడా ఆవిషయం యెంతో ఆనందంగా నీకు రాద్దామనుకున్నాట్ట పోనీ ఉత్తరాలు మానేసినా పెళ్ళికైనా వస్తావో, రావోనని దిగులు పడుతున్నాడు. ఇప్పటికి రేవతి వస్తుందని నమ్మకంలేదు ఇంక ఉన్నవాళ్లు మీయిద్దరు అంటున్నాడు. అతనికేం జవాబు రాయమంటావో నీ యిష్టం

ఇదీ రుక్మిణి వుత్తరంలో సారాంశం లలిత కాసేపు తనబాధ మర్చిపోయింది రాధాకృష్ణకు వివాహం అనేసరికి ఆనందంలో మునిగిపోయింది. అప్పుడు తను బియ్యేచదివే రోజుల్లో తాము నలుగురూ—రుక్మిణీ, తన రేవతి, రాధాకృష్ణ—యేమీభేదం లేదన్నట్లు యెంతో కలిసిమెలిసి ఉండేవారు. రుక్మిణీ రేవతీ? తనూ, చెల్లాయి లీల ఒకేయింట్లో వుండేవారు చుట్టుప్రక్కల ఊళ్ళనుంచి వచ్చి అక్కడ ఆడపిల్లలకు హాస్టలులేకారణాన ఎవరో రుక్మిణి దూరపు బంధువొకావిడ నలుగురికీ వండిపెట్టేది. రాధాకృష్ణ యెంతో స్వేచ్ఛగా వచ్చేవాడు ఆయింటికి.

ఎప్పుడైనా అతను స్వగ్రామం వెళ్ళివస్తే ముగ్గురూ కలిసి యేడిపించేవారతన్ని. 'ఇంటర్వ్యూకి వెళ్ళివచ్చారా? అమ్మాయి యెలాగుంది? మా ముగ్గురికీ చూపించకుండా చేసేసుకుందామంటే వీలుపడదు' అంటూ.

అని జ్ఞాపకమొచ్చి లలిత పెదవులపై చిన్న దరహాసం వెలిసింది.

ఇప్పుడతను నిజంగానే పెళ్ళిచేసుకుంటున్నాడు. కనీసం పెళ్ళికి వెళ్ళగలిగే స్థితిలో కూడా లేదు తను. ఆ పేరువింటే మండిపడతాడు రామారావు అతనికి మొదట్నించీ రాధాకృష్ణంటే యిష్టం లేదు. అందుకు కారణం... లలిత మనస్సుకు ఆ సంఘటనలు జ్ఞాపకమొచ్చాయి.

రామారావు లలితకు మేనత్తకొడుకు. లలిత ఫైనలియర్ చదువుతూండగా, రామారావుకి ఆ వూరికి దగ్గర్లోనున్న పల్లెటూర్లో వుద్యోగం వచ్చింది. అప్పుడప్పుడూ మరదళ్లని చూడటానికి సైకిలుమీద వచ్చేవాడు. అతనికి తను మొగపిల్లలతో మాట్లాడ్డం పెద్దయిష్టం లేదు అవిషయం అతని ప్రవర్తనలో అణువణువునా కన్పించేది.

ఆరోజు రామారావు వచ్చేడు. లలితా, లీలా గదిలో కూర్చుని అతనితో మాట్లాడుతున్నారు. బావతో మాట్లాడుతున్నా మనస్సు మనసులో లేదు తనకు. ఆ రోజు రాధాకృష్ణను యింటికి రమ్మని చెప్పేరు కాలేజీలో. ఇప్పటిదాకా అతను రాలేదు. పైగా రుక్మిణీ, రేవతీ యెక్కడికో వెళ్ళటానికి తయారవుతున్నారు. బావ ఉండగా రాధాకృష్ణ వస్తాడేమోనని భయం భయంగా వుంది లలితకు.

ఆమె భయపడ్డంతా జరిగింది రాధాకృష్ణ రానేవచ్చాడు అడుగుల చప్పుడు వగానే బయటకు వచ్చింది లలిత

'హల్లో లలితా' చిఱునవ్వుతో పలకరించాడు తను లలిత యేదో చెప్పేలోగానే, రేవతీ, రుక్మిణీ బయటకువచ్చి, 'రండి' అని యింకోగదిలోకి తీసుకెళ్ళారు.

"ఎవరతను? చనువుగా యింటికి కూడా వచ్చాడు" భ్రుకుటి ముడుచుకుని రామారావు అడిగేడు.

'మాక్లాస్‌మేటు. వాళ్ళకోసమని వచ్చారులాగుంది' ఇక్కడి విషయాలన్ని యింటిదగ్గర చేరవేస్తాడీ మహానుభావుడు. నాన్నగారు మరీ ఛాందసులు

'ఊహు' బావ యింకేమీ అనకపోయినా లలితకు తెలుసు అతనామాటలు నమ్మలేదని. రేవతి, రుక్మిణి యేదో దెబ్బలాడుతున్నారు రాధాకృష్ణ మీద. చిద్విలాసంగా వింటున్నట్లున్నాడు

'లలితా' కేకపెట్టింది రుక్మిణి. గతుక్కుమంది లలిత.

'పిలుస్తున్నారు ఒక్కసారి వెళ్తాను' అనేసి జవాబుకోసం చూడకుండా వచ్చేసింది. ఎంత నెమ్మదిగా మాట్లాడినా అవతల గదిలోకి వినిపిస్తాయి.

'మీకోసమే వెయిట్ చేస్తున్నాం రండి రండి' రాధాకృష్ణ పిలిచాడు

నవ్వలేక నవ్వింది లలిత "త్వరగా వెళ్ళాలి. మాకు టైమైపోతోంది" రేవతి తొందరచేస్తూ అంది.

'మీకు టైమైపోతే మీరు వెళ్ళిపొండి. లలిత ఉంటారుగా. మీరు చెప్పండి లలితా' చాలా స్వచ్ఛంగా అన్నాడతను.

'అచ్ఛా, అలాగైతే మేము పోతున్నాం బైబై' యిద్దరూ వెళ్ళిపోయారు తననూ, కృష్ణనూ అక్కడ వదిలేసి.

'నేనిప్పుడేం దెబ్బలాడలేను దయచేసి యివాళ్టికి వెళ్ళిపొండి' 'నెమ్మదిగా అంది.

'అదేం? మీరేకదా రమ్మని పిలిచేరు?' ఆశ్చర్యంగా అంటున్నాడతను.

'అవును కానే వెళ్ళిపోమంటున్నా గూడా మనస్సు బిగపట్టుకుని చెప్పింది వింతగా చూసాడు. ఒక్కసారిగాలేచి, 'ఆల్ రైట్, నేను పోతున్నా. రమ్మనిపిలిచి మంచి మర్యాద చేసారు' వెళ్ళిపోయాడు. చివరిమాటలుతో దెబ్బతిన్న దానిలాచూసింది అతను మనసు కష్టపెట్టుకు వెళ్ళాడని తెలిసింది. బరువుగా నిట్టూర్చి యివతలగదిలోకి వచ్చింది. లీల ఒక్కతే కూర్చుని చదువుకుంటోంది. 'లీలా! బావేడీ?'

'అతనువచ్చినా వదిలేసి, యింకొకళ్ళతో మాట్లాడుతూ కూర్చున్నావుట చక్కటి మర్యాద అని వెళ్ళిపోయాడిప్పుడే' లీల చెప్పింది విని తెల్లబోయింది

ఇద్దరి మనసులూ బాధపెట్టింది రెండవ వారికోసమని. కానీ రెండు ఫలితాలు దక్కలేదు.

ఇంకోరోజు.. పరీక్షలు దగ్గర కొచ్చేస్తున్నాయి. శ్రద్ధంగా చదువుతున్నారందరూ. అప్పుడే రాధాకృష్ణ వచ్చాడని విశ్రాంతిగా అందరూ నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకుంటున్నారు. నవ్వుల మధ్యనుండి సైకిలు బెల్లువిని ఉలిక్కిపడింది. లలిత మెల్లగా 'మాబావ' అంది రుక్మిణి చెవిలో.

'పోనిద్దూ లీల మాట్లాడుతుందిగా, కూర్చో' రుక్మిణి వెళ్ళనివ్వలేదు.

రాధాకృష్ణ నవ్విస్తూంటే, బావమాటే

స్నేహవలయం

కుర్చిపోయి తనూ నవ్వేసింది మిగతా వారితో పాటు, ఏం జరిగినావరే అనే ధైర్యం చిక్క బెట్టుకుంది.

కొంచెం సేపటికి రాధాకృష్ణ వెళ్ళిపోయాడు చదువుకోవాలంటూ.

లలిత యీగదిలోకి వచ్చింది. రామారావు తలెత్తి చూసాడు.

'ఓహో, ఇప్పటికి ఖాళీ అయిందన్నమాట యింటికొచ్చినవాళ్లను పలకరించడానికి' ఆ ఆక్షేపణ కేవిూ సమాధానం చెప్పకుండా మౌనంగా ఊర్కొంది లలిత.

'చదువు యెలా గుందిట? సినిమాలూ, షికార్లూ ఎక్కువయినాయటగా' వ్యంగ్యంగా మాట్లాడుతా డతడు మనస్సులో చాలా అసహ్యించుకుంది ఏమిటి, తనవిూద అంత అధికారమున్నట్లు మాట్లాడుతాడు? ఏదో గౌరవ మిస్తోందనా? బలవంతంమీద నిగ్రహించుకుంది ఆవేశాన్ని ఆ రోజు.

బావతో పెండ్లి నిశ్చయం చేస్తున్నామని చెప్పినపుడు యెన్నివిధాలో ప్రయత్నించింది తప్పించుకోవడానికి. ఏమాత్రం యిష్టంలేని అతనితో తనేం సుఖపడుతుంది? కాని హిందూ కుటుంబాల్లో ఆడపిల్ల మాటకూ, మనసుకూ విలువలేదు. అందువలనే ఓటమి అంగీకరించి తలవంచి మంగళసూత్రం కట్టించుకోవాల్సివచ్చింది

పాత అభిప్రాయాలు తోసేసి, రామారావును భర్తగా ప్రేమించి అతన్ననుసరించడానికే ప్రయత్నిస్తోంది కాని యెంత అణచుకుందామనుకున్నా కొన్ని స్వతంత్రభావాలు వదులుకోలేకపోయింది మనసు. స్కూల్లో టీచరుగా పనిచేస్తూ, అంతమంద పిల్లలని అదుపులో పెట్టగలిగే లలిత భర్తమాటకు యెదురుచెప్పక, తల ఒగ్గుతుంది.

పెండ్లయి ఎనిమిది నెలలయినా తన స్నేహితులతో సంబంధబాంధవ్యాలు తెంచుకోవడం యిష్టంలేకపోయింది.

తన వివాహంనాడు శివపార్వతుల దంతపు విగ్రహాన్ని బహూకరించి, అభినందిస్తున్న రాధాకృష్ణను భర్త అప్రసన్నంగా చూడటం గమనించకపోలేదు లలిత. అందుకే అతనికి తెలియనివ్వలేదు యిలా ఉత్తరాలు రాసుకుంటున్నారని.

వేసంగి సెలవులు రావడంతోనే రాధాకృష్ణకు ఉత్తరాలు యింక రాయవద్దని విజ్ఞప్తి చేసింది. రుక్మిణికి యింటి యెడ్రస్ యిచ్చింది.

ఎప్పుడో ముందు జీవితంలో జరుగబోయే వివాహాన్ని, భర్తనూ దృష్టిలో పెట్టుకుని ముందర్నించీ మనసుకు వచ్చిన యెవ్వరితోనూ పరిచయం పెంపొందించుకోకూడదంటే నచ్చదు తనకు. అయినా విలువకట్టలేని ఆ అభిమానాన్ని యెందుకు దూరం తోసుకోవాలి? కూడని పాపమేమీ చేయట్లేదుకదా.

ఇన్ని ఆలోచనలున్నా, ఆడదికాబట్టి బలవంతంగా బంధం తెంచుకుంది.

జీవితంలో తిరిగిరాని ఆనందాన్ని అందిచ్చిన ఆ స్నేహఫలితం యిలా ఉంటుందని తాము కలలోకూడా అనుకోలేదు. నవ్వుతూ తుళ్లుతూ గడిపేసిన ఆ జీవితంలో యిలాంటి సంకుచిత ఊహలు తట్టనేలేదు.

లలిత నిట్టూర్చింది. ఇక యింతే. తనను ప్రేమించే స్నేహితులకు దూరంగానే తన జీవితం గడపాలి. అప్పుడంత మధురమనిపించిన స్నేహం యిప్పుడింత అశాంతిని రేపుతోంది. ఏవిూచేయలేక నిస్సహాయంగా యేడుస్తూ ఉండిపోయింది లలిత.

* * *

తన యెదురుగాఉన్న పెండ్లి ఆహ్వానాన్ని పదేపదే చూసుకుంటోంది రేవతి. రాధాకృష్ణకు పెండ్లి చూపులు అక్షరాలను చదువుతున్నా, మనస్సు గతంలోకి జారిపోతోంది. అబ్బ, యెంతచక్కటి జీవితాన్ని గడిపారు ఆ చదువుకునే కాలంలో. ఒకళ్లనొకళ్ల సమానంగా ప్రేమించుకున్నారు.

గడిపిన ప్రతిక్షణమూ తమ స్నేహలతకొక నూతన చిగురును ప్రసాదించింది. పరీక్ష లయిపోయి, యెవరికివారు విడిపోయే రోజు యెంత భయకరమయింది? కళ్లెత్తి యింకొకళ్లను చూడ్డానికి భయంవేసింది నీళ్లపొరలు అడ్డొస్తాయేమోనని. గంటలకు గంటలు కబుర్లు చెప్పుకునే తామంతా ఒక్కమాట కూడా మాట్లాడుకోలేదు గొంతులో జీర తెలుస్తుందేమోనని. కాని, ఆ రోజు నిర్దయగా రానేవచ్చింది. నలుగురూ నాలుగు వైపులకు భారమైన హృదయాలతో చీలిపోయారు.

ఇంటికివచ్చిన నాలుగురోజులదాకా మనిషి కాలేకపోయింది. రోజూ మనస్సులో ఆవేదన వెళ్లగక్కుకుంటూ మిగతా ముగ్గురికీ ఉత్తరాలు రాసేది. కొంతకాలం ఉత్తరాలతో కడుపు నింపుకున్నారు.

అప్పుడు అనుకోకుండా హఠాత్తుగా తన పెళ్లి నిశ్చయం చేసేశారు. రాధాకృష్ణ ఎమ్. ఏ లో జాయినవడంమూలాన. లలిత బి యిడీలో అప్పుడే చేరవలసిరావడం మూలాన. రుక్మిణి చాలాజ్వరంతో ఉండటం వలన యెవ్వరూ రాలేదు పెళ్లికి.

ఆ క్షణంలోనే విరక్తి పెంచుకుంది తను. ఈ స్నేహబంధాన్ని గుప్తంగా మనస్సులో దాచేసుకుంది. తన భర్త యీ మనుతల్ని సరీగా అర్థం చేసుకోవచ్చు. లేక అపోహపడవచ్చు. గడిపినంతవరకూ యెంతో



అపూర్వమైన స్నేహాన్ని చవిచూపింది. అంతే చాలు. ఇంకేవీ కోరదు. ఇక తమ దాంపత్య జీవితం సాఫీగా నడచుకునేట్లు చూసుకుంటే చాలనుకొని సంతృప్తిపడింది. తన పెళ్ళయిన తరువాత మిగతా ముగ్గురిలో యేవొకరికీ ఉత్తరాలు రాయలేదు. ప్రశాంతంగానే ఉంటోంది మనసు. కానీ వారం రోజుల క్రితం.. రేవతి బాధగా కళ్ళు మూసుకుంది.

తను రాధాకృష్ణ నేడ్పించటం గుర్తొచ్చింది.

'తర్వాత జీవితంలో యెప్పుడైనా కన్పడితే మీలో యెవ్వరైనా పలకరిస్తారా? పోనీ పలకరింపుగా చిఱునవ్వైనా నవ్వుతారా?' అన్నాడొకరోజు. అవును. అతను మగవాడు తాము స్త్రీలు. ఇద్దరి మధ్యా సంఘం యెన్ని కట్టుబాట్లు పెట్టింది? అప్పుడు తను అంది.

'నేను చెప్తాగాను కృష్ణా! నువ్వు నీమిసెస్‌తో కలిసి అలా వెడుతూ వుంటావు అప్పుడు లలితా, మొగుడూ కూడా కన్పడ్డారనుకో లలితేమో నిన్నుచూసి నవ్వుతుంది అప్పుడు నీకు భయం శ్రీమతి యెక్కడ అనుమానపడుతుందేమోనని. ఎరగనట్లు వెళ్ళిపోతావు. లలిత మటుకు తన భర్త పక్కనున్నారు, యేదైనా అనుకుంటాడని తలవదు. నువ్వెళ్ళిపోయావనే బాధ పడుతుంది' అందీ ఉడికిస్తూ.

'చూద్దాంగా' అన్నాడతను సవాలుచేస్తూ.

స్నేహవలయం

ఆరోజు యేనోటితో అందో వారం రోజుల క్రింతం అదే సంఘటన నిజంగా జరిగింది.

అత్తవారింటికి బందరు వెళ్ళారు తనూ రాఘవరావూ.

బజారునుంచి రిక్షాలో వస్తూంటే, హఠాత్తుగా రాధాకృష్ణ నడుస్తూ యెదురుపడ్డాడు. రిక్షాలో తమనుచూసి, కళ్ళు పెద్దవి చేసుకుని తరువాత ఆనందంగా నవ్వేడు. విచ్చుకోబోయిన తన పెదవులు తక్షణం ముడుచుకున్నాయి. ఎన్నాళ్ళయింది కృష్ణనుచూసి పలకరించాలనీ, మనసారా మాట్లాడుకోవాలనీ మనస్సెంత గోల పెడ్తున్నా, తన ప్రక్కనున్న రాఘవరావుని గుర్తుకు తెచ్చుకుని నిశ్శబ్దంగా ఆకోరికను చంపేసుకుంది. అవును అదేక్షేమం ఇద్దరికి కూడా. కానీ కృష్ణ బాధపడుతాడని తనకు తెలుసు. తెలిసీ యేం చెయ్యగలదు? ఆశక్తురాలు. మారిపోయింది. పూర్వం మాటలన్నీ మర్చిపోయింది అనుకుంటాడు. అనుకోనీ, అదే మంచిది ఈ మమకారాలకూ ఆప్యాయతకూ యెంతదూరంగా వుంటే అంత మంచిది.

మూసుకున్న కనురెప్పలనుండి టప్‌టప్‌మని బిందువులు రాలిపడ్డాయి. ఉలిక్కిపడి కళ్ళు తుడుచుకుంది.

'ఎవరిదేమిటి పెళ్ళి? ఇందాకనించీ తదేకంగా ఆహ్వానాన్ని చూస్తున్నావు?'

రాఘవరావు నవ్వుతూ అడిగేడు ఆమె వెనకవైపున ఉన్నాడతను.

పద్దుకుంది రేవతి 'బియ్యేలో మాక్లాస్‌మేటు' అంది ముక్తసరిగా.

'జ్ఞాపకం వుంచుకుని పంపించాడే?' మెచ్చుకోలుగా అన్నాడు.

నిర్లిప్తంగా నవ్వుకుంది. చెరుపుకుంటే పోయే జ్ఞాపకాలా అవి? ఇప్పుడింత మెచ్చుకుంటున్న భర్తే తమమధ్య యెంతో పెరిగిపోయిన స్నేహబంధం ఉందంటే గనిరసిస్తాడు. అనుమానిస్తాడు. అవమానిస్తాడు.

'వెడతావేమిటి?' వేళాకోళం ధ్వనించిందా కంఠంలో.

'గ్రీటింగ్సు పంపిస్తాను' చెదిరిపోయిన మనస్సు ఒంటరితనం కోరుకోవడంతో లోపలకు వెళ్ళిపోయింది రేవతి.

* * *

తండ్రి దగ్గఱ కూర్చుని భాగవతం చదివి వినిపిస్తోంది రుక్మిణి.

'పోస్ట్' బయటనుంచి కేక వినబడింది.

'వెళ్ళి పుచ్చుకోఅమ్మా' తండ్రి చెప్పాడు. లేచివెళ్ళింది. తనకే ఒక కవరు. 'ఎక్కడనుంచి?' తండ్రి అడిగితే.

'నాకు నాన్నా! మా ఫ్రెండ్ దగ్గిర్నించి' అంది. ఇంక ఆయనేమీ ప్రశ్నించలేదు. భాగవతం చదవడం పూర్తిచేసి, గదిలోకి వెళ్ళి తీరిగ్గా విప్పింది కవరు.



రాధా కృష్ణదగ్గర్నించి వచ్చింది. పెండ్లి అయిన తరువాత మళ్ళారాయలేదు. రెండు నెలలవుతోంది. పెళ్ళికి వెళ్ళలేదని కోపం కాబోలు.

మొదట తమ ముగ్గురిలో యెవ్వరూ పెండ్లికిరాలేదని బాధ వ్యక్తపరిచాడు.

'మన స్నేహం చాలా పవిత్రమయిందనీ, ఎంతో గొప్పదనీ మురిసిపోయాం రుక్మిణీ, కాని యేమయింది? నెమ్మది నెమ్మదిగా యీ వలయంలోంచి ఒక్కొక్కళ్ళూ తప్పు కున్నారు. అప్పుడు లలిత ఉత్తరాలు రాయ వద్దందని యెంతో ఖేదపడ్డాను. క్షణ క్షణంబుల్ జవరాండ్ర చిత్తముల్ అను కున్నా, అప్పుడెందుకు అనవసరంగా యింత మమతలు పెంచుకోవాలి? ఇప్పుడెందుకు బాధ అనుభవించాలి? అని తిట్టుకున్నాను. కానీ, యీనాడు అనుభవపూర్వకంగా తెలుసు కున్నాను. రేవతి మనస్సు, లలిత మాటలు అన్నీ యిప్పుడర్థం అవుతున్నాయి స్పష్టంగా అవన్నీ ఊహల్లోకావి, నిత్యజీవితంలో మనం అనుకున్నట్లు జరగదనీ, మన చుట్టు పక్కల ప్రభావాలనీ, పరిసరాలనీ, మనుష్యులని బట్టి మన నడవడిక మార్చుకోవాలనీ బాగా బోధపడింది.

నువ్వు బాధపడతావనీ, నీ మనసు గాయ పడుతుందనీ తెలుసు. కానీ ఒకమాట చెప్ప కుండా ఉండలేకపోతున్నాను రుక్మిణీ! ఏం వినడానికైనా సిద్ధంగా ఉండు. ఒక కథ లాంటి నిజం.

రెండేళ్ళ క్రితం, మన పరీక్షలయిపోయి మీరు ఊరు వెళ్ళిపోతున్న రోజు నిన్నూ, రేవతినీ ట్రైను యెక్కించాను స్టేషనులో. మీ రెక్కిన కంపార్టుమెంటులోనే ఆరోజు ఒక అమ్మాయి యెక్కిందిట. మిమ్మల్ని పలకరించిందిట. మీ మాటలన్నీ శ్రద్ధగా విందిట. జ్ఞాపకముందా?'

రుక్మిణికి జ్ఞాపకమొచ్చింది. అవును. తనూ, రేవతి రాబోతున్న యేడుపు నాపు కుంటూ నీళ్ళునిండిన కళ్ళతో కృష్ణని చూస్తూ ఉండిపోయారు.

గార్డు ఈలవేయడంతో రైలు నిర్దాక్షిణ్యంగా కృష్ణను వెనక్కు నెట్టేస్తూ, భయంకరంగా కూతపెట్టి బయలుదేరింది.

తనూ, రేవతి చాలాసేపు మాట్లాడుకో లేకపోయారు.

[illegible]

ఇది స్పెన్సర్ "టీ"

సందేహంలేదు!

దీని రుచి, సువాసన అంత విశిష్టమైనవి. ఇది ఘనమైనది, తృప్తికరమైనది. విచక్షణాపరులైనవారు స్పెన్సర్ టీని కోరుతుంటారు. స్పెన్సర్ ఆకుపచ్చ లేబెల్ బి. ఒ. పి. ఆకు, ఎరుపు బాండ్ మరియు పెకో దస్టు ఏరికోరిన నీలగిరి టీల ఉత్తమ మిశ్రణములు.

అనువైన 100,250,500 గ్రాముల ప్యాకెట్లలో లభిస్తున్నది.

స్పెన్సర్ అండ్ కం. లిమిటెడ్, మద్రాసు మరియు బ్రాంచిలు.

ఖంతి, 'మధురమైన కలకరిగిపోయింది.'

అంతవరకూ యెదురుగా కూర్చుని కుతూహలంగా తమవంకే కూర్చుంది ఒక అమ్మాయి: పదహారేళ్ళుంటాయేమో.

తమ వంక చూస్తూ 'చదువుకుంటు న్నారా?' అంది.

'అవును. ఎక్కడినుంచో వచ్చాం. ఇక్కడ కలుసుకుని చదువుకున్నాం. విడిపో తున్నాం.'

'అతనెవరు? మీ క్లాస్ మేటా?'

రేవతీ, తనూ ఒకరి మొహా లొకరు చూసుకున్నారు.

ఇద్దరూ ఒకేసారి 'అవును' అన్నాము.

'బాగా స్నేహం కాబోలు. అంత మొగ వాడూ ఆడదానిలా యేడుస్తున్నాడు.'

తను రాబోతున్న కన్నీరాపుకుందుకు కిటికీలోంచి చూస్తూ కూర్చుంది.

'ఎందుకో తనకీ వివరాలన్నీ? పైగా

స్నేహావలయం

యెంత వ్యంగ్యంగా అడుగుతోందో చూడు' రేవతి తన చెవులదగ్గర గుసగుసలాడింది.

కాస్సేపట్లో యిద్దరూ ఆ అమ్మాయిని మర్చిపోయి జరిగినవన్నీ కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు. ఇప్పుడింతకూ ఆ అమ్మాయి సంగతెందుకో?

మళ్ళీ ఉత్తరం చదవసాగింది.

'ఆ సంగతి యిప్పుడెందుకు అనుకుంటున్నావా? చాలా ముఖ్యమైనది. ఆ అమ్మాయే చి॥ సౌ॥ విజయ అంటే శ్రీమతి విజయాకృష్ణ అన్నమాట ఆశ్చర్యపోతున్నావా? ముందు జీవితంలో యిలా గవుతుందని ఆనాడు మీకేం తెలుసు? మీరు ఆవిడని మర్చిపోయినా, తను మీ మాటలు మరచిపోలేదు. నిండుజీవితం నాతో గడపటానికి సిద్ధమై వచ్చిన తనకు నామీద యేమాత్రమూ నమ్మకంలేదు. నేను అపర గోపాలకృష్ణుడినని తన ఉద్దేశం. మీరు పంపిన శుభాకాంక్షలు చూస్తే తనకు హేళన. ఇంక యెన్నని రాయను రుక్మిణీ! మనస్సు బాగోలేక యింతకాలమూ లేఖ రాయలేకపోయాను. పిచ్చెక్కినట్లుంటోంది. నేనుచేసే ప్రతిపనీ విజయకు అనుమానమే. ఏదైనా ఉత్తరం వచ్చిందంటే...పోనీలే, అవన్నీ చెప్పి యింకా నీ మనస్సెందుకు పాడుచేయడం? ఇలాంటి పరిస్థితులలో యేం చెయ్యాలో, నా జీవితంలోకి శాంతిని యెలా తెచ్చుకోవాలో తెలియట్లేదు రుక్మిణీ...'

రుక్మిణి నిట్టూర్చింది. అయింది దీనికి ఒక్కటే మార్గం. తనకూ, కృష్ణకూ కూడా యేవిధమైన సంబంధం ఉండకుండా ఉండటమే ఉత్తమం. నెమ్మదిగా సర్దుకుంటుంది విజయ. అప్పుడే వాళ్ళ కాపురం బాగుపడుతుంది.

లోకంలో యెంతమంది స్నేహితులుండట్లేదు? తమకే యెందుకిలా జరగాలి? ఏ దేవతైనా యీ అభిమానికి అసూయ చెంది శాపం యివ్వలేదుకదా! జీవితం అంతా విలసిల్లుతూ ఉండాలని కోరుకున్న తమ స్నేహావలయం యిలా బేధింపబడి ముక్కలు ముక్కలుగా అయింది.

అందరకూ చెప్పరానిబాధే మిగిలింది.

జీవితంలో యింక మమతలు పెంచుకో కూడదు. అదే దీనికి మార్గం ఈ జీవితం అనుభవించాలు తనకు.

తమను వేరుచేసిన దుష్టశక్తి యెంత బలవత్తరమయింది? దానిముందు అందరూ అశక్తులే అనుకుంది రుక్మిణి చివరకు.

మానసికానందానికి బదులుతీరని అశాంతి మిగిలిందని నిట్టూర్చింది. ఒక్కరుక్మిణి మాత్రమేకాదు. ఆస్నేహావలయంలో చిక్కుకున్న వారందరును మధురమయిన స్నేహం చివరికి మిగిల్చిందేమిటో?

స్నేహ వలయంలో బంధింపబడాలని అందరూ కోరుకుంటారుకానీ ఆ ఆకర్షణలో పడినతరువాత విధి పరిహసిస్తే యేమవతో మవుతారో ముందుగా తెలుపదుగా ఆ విధి?

●



లాభదాయకం అధునాతనం అయిన చిన్నతరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగాకాని, సహాయ పరిశ్రమగా కాని లఘు పరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు 'అధునాతన కుటీరపరిశ్రమలు' అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు, ముడిపదార్థాలు దొరుకుచోట్లు, యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం, లఘు పరిశ్రమలకు ప్రభుత్వసహాయం వగైరా యెన్నో విషయాలు దీన్లో వున్నాయి. 960 పుటలు; 350 బొమ్మలు; గుడ్డబైండ్ ప్రతిధర రూ. 15-50, తపాల ఖర్చు రూ. 2-00 ఇతర ప్రతులు: ఇంగ్లీష్, మరాఠీ. రూ. 15-50; హింది రూ. 16-00. గుజరాతీ, మళయాళం, తమిళం, కన్నడం రూ 13

COTTAGE INDUSTRY (AWN-63) P. B. 1262 Behind Recruiting office. Near Red Fort, Jamuna Road, Delhi-6. Telephone: 262835.